## 363 *Stand up, Stand up for Jesus*

1. ఓ యేసు భక్తులారా,
మీ రాజు ధ్వజము
గ్రహించి సాహసించి
పోరాడి గెల్వుఁడీ
విశ్వాసులార, రండి
మీ రక్షణార్థమై
ప్రయాసపడ్డ యేసు
విజయ మిచ్చును.

2. మీయం దసూయఁ బట్టి
మీ యాత్మ నాశము
నెన్నండుఁ గోరునట్టి
యనేకు లుందురు
మీ రెల్ల రేసు పేరు
వచించి యాయనే
సర్వాధికారి యంచు
సేవింపవలెను.

3. ప్రచండ మైన దండు
పోరాడ లేచినన్
విరోధి శక్తి కొద్ది
మరీ తెగించుఁడీ
స్వకీయ శక్తిఁగాక
శ్రీ యేసు నామమున్
స్మరించి వానియందు
విశ్వాస ముంచుండీ.

– జార్జి డఫీల్డ్
అను : జాన్ హే

# శోధనలు - పోరాటములు

## 364 నా ఆత్మా, మేలుకొమ్ము

రా – ముఖారి (చాయ : యేసుక్రీస్తుని గొల్వరన్న) తా–ఆది

నా యాత్మ! లెమ్ము! సిద్ధము కమ్ము –నా [1]రాజిఁ బూని –పాయక [2]పోరవలెను నిజమ్ము = వేయి [3]శరంబుల – నేయుచు శత్రు వ – మేయత నిను పడఁ – ద్రోయఁ దెగించెను ॥నా యాత్మ॥

1. వేచి ప్రార్థించి యుద్ధము [4]సలుపు – వీరాకృతి బోరుము – వే జయము కలుగు నని యెంచకుము = ఏంచుచుఁ బ్రతిదిన – మేసట బోరుచు – యాచించి గురు స – హాయము బొందుము ॥నా యాత్మ॥

[1]కత్తి. [2]యుద్ధము చేయవలెను. [3]అంబుల. [4]చేయుము.





2. జయము నొందితి నని తలఁపకుము – సౌఖ్యమునకై స – మయ [1]మపేక్షించి కూర్చుండకుము = నియమిత మకుటము – నీ వొందువరకు – నిర్భర యుద్ధము – నిలువదు నమ్ముము ॥నా యాత్మ॥

3. పోరు పోరాడు నిను మరణము – దేవుని యొద్దఁ – జేరు దనుక వీడకు రణము = శ్రీ రమ్యుని ది – వ్యారామంబునఁ – జేరి సుఖింపఁగఁ – జేకొని నిను విను ॥నా యాత్మ॥

– పంతగాని పరదేశి

## 365 క్రైస్తవ యుద్ధప్రేరణము

రా – శహన తా–ఆది

లేలెమ్ము క్రైస్తవుఁడా – నీలో మేల్కొని – లేలెమ్ము క్రైస్తవుఁడా – నీలో మేల్కొని ॥లేలెమ్ము॥

1. విడువకు యుద్ధము – నుడువకబద్ధము = యొడయుఁడు నీకడ – నుండును బాయఁడు ॥లేలెమ్ము॥

2. విడువకు ధైర్యము – వదలకు కవచము = సదయుఁడు క్రీస్తుఁడు – సత్ఫల మిచ్చును ॥లేలెమ్ము॥

3. బెదరకు మేరికి – వదలకు దారిని = నది యిది కానిది – యాత్మను బెట్టక ॥లేలెమ్ము॥

4. ప్రార్థన సారము – వర్ధిలఁ గోరుము = సార్థక కాలము – వ్యర్థము చేయక ॥లేలెమ్ము॥

5. భావములోనన్ – దేవుని ప్రేమన్ = నీవది వేఁడుచు – నెమ్మదిఁ గూడుచు ॥లేలెమ్ము॥

6. యేసుని సిలువ – నెదుట బెట్టుకో = మోసము నొందవు – యేసుని కాపున ॥లేలెమ్ము॥

– పురుషోత్తము చౌదరి

[1]కోరి. [2]మిక్కిలి మనోహరుని. [3]సుందరమైన తోఁటలో